క్లుప్తంగా

8 నుంచి శ్రీకూర్మ క్షేత్రంలో వారోత్సవాలు



మంత్రి ధర్మానను కలిసిన శ్రీకూర్మ దేవస్థాన పాలక మండలి సభ్యులు

శ్రీకాకుళం రూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకూర్మనాథ దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 14 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పాలకమండలి సభ్యులు తెలిపారు. ఈ మేరకు మంత్రి ధర్మాన ప్రసాదరావుకు సోమవారం పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో ఆహ్వానాన్ని అందజేశారు. వారోత్సవాల ఏర్పాట్లను మంత్రి అడిగి తెల్సుకున్నారు. ఉత్సవాల నిర్వహణకు పలు సూచనలు, సలహాలు అందించారు. వారోత్సవాలలో భాగంగా తప్పెట గుళ్ళు, కోలాటాలు, హరికథలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఈవో గురునాథ్ తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు డబ్బీరు వాసు, పొన్నాడ రుషి, శ్రీనివాస్‌రావు, పూడి కమల, బోర కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం పాతబస్టాండ్: కోర్టు ఆవరణలో సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు శ్రీదేవి, ఫణి కుమార్, భాస్కరరావు, కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు, మెజిస్ట్రేట్ శారదాంబ, భరణి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు, డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ మెట్ట మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం



గంథాలయంలో పత్రికలు చదువుతున్న అతిథులు

ఎచ్చెర్ల క్యాంపస్: జిల్లా గ్రంథాలయ సంస్థ సహకారంతో పూడివలస గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలన్ని ఎస్.ఎం.పురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు సోమవారం ప్రారంభించారు. శ్రీరామా గ్రంథాలయంగా పేరు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాంథాలయాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామస్తుల అందరి సహకారంలో స్టడీ సెంటర్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రంథాలయం మంజూరుకు సహకరించిన జిల్లా గ్రంథాలయ అధ్యక్షురాలు సువ్వారి సువర్ణ, ఏర్పాటుకు కృషిచేసిన చిగిలిపల్లి అప్పలరాజును సర్పంచ్ జరుగుళ్ల కృష్ణారావు, స్థానికులు అభినందించారు.

ఇప్పిలిలో గ్రామసభ



మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

శ్రీకాకుళం రూరల్: రానున్న ఏడాదికి సంబంధించి ఉపాధి పనులపై సోమవారం ఇప్పిలిలో గ్రామసభ నిర్వహించారు. డ్వామా పీడీ చిట్టిరాజు, డీఆర్‌డీఏ పీడీ కె.విద్యాసాగర్ హాజరై పనుల ప్రణాళికను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, సర్పంచ్ లోలుగు శ్రీనివాసరావు, ఎంపీటీసీ బాబు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి



ప్రతిజ్ఞ చేస్తున్న ద్విచక్రవాహనచోదకులు

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలోని పీఎస్ఎన్ఎం స్కూల్ సమీపంలో ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్లు వాడుతామంటూ టూటౌన్ ఎస్ఐ ఎన్.లక్ష్మణరావు సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలని, విధిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు.

మహాత్ముల బాటలో పయనిద్దాం

స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరగని పోరాటం చేసిన మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహా నాయకుల ఆశయ సాధనకు కృషి చేద్దామని వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం గాంధీ, శాస్త్రిల జయంతి సందర్భంగా వారి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం కల్చరల్: బెజ్జిపురం యూత్‌క్లబ్ నిర్వాహకుడు ప్రసాదరావు ఆధ్వర్యంలో గాంధీ వేషధారుల ర్యాలీ



శ్రీకాకుళం పాతబస్టాండ్: గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా



శ్రీకాకుళం కల్చరల్: దేశల్లవీధి రామమందిరం వద్ద జాతిపితకు నివాళులు



శ్రీకాకుళం అర్బన్: గాంధీ మందిరాన్ని సందర్శించిన వప్పంగి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు



శ్రీకాకుళం క్రైమ్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాధిక



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎల్‌బీఎస్ పార్కులో లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహావిష్కరణ చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం కల్చరల్: హౌసింగ్ బోర్డు కాలనీలో గాంధీ విగ్రహానికి నివాళులు



శ్రీకాకుళంపాతబస్టాండ్: లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న న్యాయవాదులు



శ్రీకాకుళం అర్బన్: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు



శ్రీకాకుళం రూరల్: గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తహశీల్దార్ వెంకట్రావు



అరసవల్లి: సూర్యనారాయణస్వామి ఆలయం వద్ద గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీ సీఈజీ వెంకట్రామన్



గార: కొర్ని ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ పీస గోవిందరాజులు, హెచ్ఎం వాసుదేవరావు



శ్రీకాకుళం పాతబస్టాండ్: డీఆర్‌డీఏ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



ఎచ్చెర్ల క్యాంపస్: గాంధీ జయంతి సందర్భంగా కొంగరాంలో మొక్కలు నాటుతున్న సత్యసాయి సేవాసమితి ప్రతినిధులు



ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో గాంధీ, శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు



గార: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రఘురామ్



శ్రీకాకుళం అర్బన్: కేంద్ర గ్రంథాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ లైబ్రేరియన్ శంకరరావు



శ్రీకాకుళం అర్బన్: గాంధీ మందిరంలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం అర్బన్: న్యూసెంట్రల్ స్కూల్లో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం రూరల్: పాత్రునివలస ఉన్నత పాఠశాల్లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన దృశ్యం



లావేరు: పెదలింగాలవలసలో జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న బీసీ సంఘ నాయకులు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రౌతు సింహాచలం



ఎచ్చెర్ల: ధర్మవరం శాఖాగ్రంథాలయంలో గాంధీ, శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



లావేరు: మురపాక కేజీబీవీలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, టీచర్లు



లావేరు: లావేరు గ్రంథాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీనివాసరావు, విద్యార్థులు



రణస్థలం: వల్లభరావుపేటలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



రణస్థలం: పతివాడపాలెంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న రెడ్డి విశ్వేశ్వరరావు



రణస్థలం: గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్



శ్రీకాకుళం న్యూకాలనీ: ఆర్ట్స్ కాలేజ్‌లో గాంధీ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ, అధ్యాపకులు



శ్రీకాకుళం న్యూకాలనీ:గాంధీజీ స్మృతివనంలో గాంధీ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు



శ్రీకాకుళం న్యూకాలనీ:నాగావళి రివర్‌వ్యూపార్క్ వద్ద స్వచ్ఛభారత్ పోస్టర్‌తో ఎన్‌సీసీ క్యాడెట్లు



శ్రీకాకుళం అర్బన్:గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



శ్రీకాకుళం అర్బన్: గాంధీ స్మారక నిధి, యూత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం, బాలవికాస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గాంధీ వేషధారణలో చిన్నారులు

ఆకట్టుకున్న స్వర నీరాజనం



గీతాలాపన చేస్తున్న శ్రీలలిత

పాల్గొన్న మంత్రి ధర్మాన కుటుంబ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో ధర్మాన సావిత్రమ్మ 11వ వర్ధంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన స్వరనీరాజన కార్యక్రమం ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన పాడుతాతీయగా, బోల్‌బేబీ బోల్ ఫేమ్, సినీ గాయని భమిడిపాడి శ్రీలలిత బృందం చక్కనైన గీతాలు ఆలపించారు. ముందుగా సావిత్రమ్మ చిత్రపటానికి ధర్మాన సోదరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, ధర్మాన రామదాసు, ధర్మన రామమనోహర్‌నాయుడు, కుటుంబసభ్యులు, రంగస్థల కళాకారుల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నూతన అధ్యక్షులతో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన అధ్యక్షులు క్రియాశీల పాత్ర పోషించాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. కొత్త అధ్యక్షులు సోమవారం పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నూతన క్లస్టర్ అధ్యక్షులుగా చౌదరి సతీష్, పాలకొండ అప్పారావు, శ్రీకాకుళం రూరల్ మండలానికి చిట్టి జనార్దన్‌రావు, గార మండలానికి పీస గోపిలను పార్టీ ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధి పనులు గుర్తించాలి

ఎచ్చెర్ల: ఉపాధి హామీ ద్వారా 2024–25కు సంబంధించిన పనులను గుర్తించాలని ఆ పథకం ఎస్‌క్యూసీ సతీష్‌బాబు తెలిపారు. మండలంలోని తమ్మినాయుడుపేట గ్రామంలో సోమవారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 కావాల్సిన బడ్జెట్ కోసం పనులను గుర్తించి అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలకు తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ ఏడాది అక్టోబర్ 2న నుంచి గ్రామ సభలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతీ పంచాయతీ పరిధిలో గ్రామసభలను నిర్వహించి ప్రతిపాదనలను తయారుచేయాలని సిబ్బందికి సూచించారు. జేక్యూసీ కె.గోవింద, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్.కె.నగర్‌లో అన్నదానం

శ్రీకాకుళం న్యూకాలనీ: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని రామకృష్ణానగర్ కాలనీలో సిద్ధార్థ అపార్ట్‌మెంట్ వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. డివినిటీ హౌసింగ్ ప్రాజెక్టు ఎండీ సదాశివుని రమాశంకర్, నిర్వహణ కమిటీ, స్థానిక యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెండు వేల మంది పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

శ్రీకాకుళం కల్చరల్: ఇలిసిపురం కూడలిలో మెగా యూత్, హారికా కన్‌స్ట్రక్షన్స్ సంయుక్త నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మహా అన్నదానం నిర్వహించారు. సుమారు 10వేల మంది అన్న ప్రసాదం స్వీకరించినట్లు హారికా ప్రసాద్ తెలిపారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: ఆర్.కె.నగర్‌లో అన్నదానం

ఇలిసిపురం కూడలిలో అన్నదానం

ఉచిత వైద్యసేవలు ప్రారంభం

వైద్య సేవలను పరిశీలిస్తున్న కమిషనర్ చల్లా ఓబులేసు

శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శ్రీకాకుళం పాతబస్టాండు వద్ద మగటపల్లి కల్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం భవన్‌లో సోమవారం ఉచిత వైద్య సేవలను ప్రారంభించారు. పలువురు వైద్యులను సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ కె.సుధీర్, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ సభ్యులు పెంకి చైతన్య, బి.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.